# రాజులు

## రెండవ గ్రంథము

## 2 రాజులు 1వ అధ్యాయము

1 అహాబు మరణమైన తరువాత మోయాబీయులు ఇశ్రాయేలీయులు వారిమీద తిరుగబడిరి. 2 అహజ్యా
షోమ్రోనులోనున్న తన మేడగది కిటికీలోనుండి క్రిందపడిరోగియై – మీరు ఎక్రోను దేవతయగు బయల్జెబూబు
నొద్దకుపోయి – ఈ వ్యాధి పోగొట్టుకొని నేను స్వస్థపడుదునో లేదో విచారించుడని దూతలను పంపగా 3 యెహోవా
దూత తిష్బీయుడైన ఏలీయాతో ఈలాగు సెలవిచ్చెను – నీవులేచి షోమ్రోనురాజు పంపిన దూతలను ఎదుర్కొనబోయి
యిట్లనుము – ఇశ్రాయేలువారిలో దేవుడున్నవాడు లేడనుకొని ఎక్రోను దేవతయై బయల్జెబూబు నొద్ద మీరు
విచారించబోవుచున్నారా? 4 కాగా యెహోవా సెలవిచ్చునదేమనగా – నీవెక్కిన మంచము మీదనుండి దిగిరాకుండ
నీవు నిశ్చయముగా మరణమవుదువు అని ఏలీయా వారితో చెప్పి వెళ్లిపోయెను. 5 తరువాత ఆ దూతలు రాజునొద్దకు
వచ్చిరి. – మీరెందుకు తిరిగి వచ్చితిరని అతడు వారినడుగగా 6 వారు – ఒక మనుష్యుడు మాకు ఎదురుపడి –
మిమ్మును పంపిన రాజునొద్దకు తిరిగిపోయి అతనికి ఈ సంగతి తెలియజేయుడి – యెహోవా సెలవిచ్చునదేమనగా
– ఇశ్రాయేలులో దేవుడున్నవాడు లేడనుకొని ఎక్రోను దేవతయగు బయల్జెబూబు నొద్ద విచారణ చేయుటకు నీవు
దూతలను పంపుచున్నావే; నీవెక్కిన మంచము మీద నుండి దిగిరాకఉండ నిశ్చయముగా నీవు మరణమవుదువు
అని అతడు పలికెనని వారు చెప్పగా 7 – మిమ్మును ఎదుర్కొనవచ్చి యీ మాట చెప్పినవాడు ఏలాటావాడని రాజు
అడిగెను. 8 అందుకు వారు – అతడు గొంగళి ధరించుకొని నడుమునకు తోలుదట్టి కట్టుకొనినవాడని
ప్రత్యుత్తరమియ్యగా – ఆ మనుష్యుడు తిష్బీయుడైన ఏలీయా అని అతడు చెప్పెను. 9 వెంటనే రాజు ఏబదిమందికి
అధిపతియైన యొకనిని వాని యేబదిమందితోకూడ ఏలీయా యొద్దకు పంపెను. అతడు కొండమీద
కూర్చునియుండగా అధిపతి యెక్కి అతని సమీపమునకు పోయి – దైవజనుడా, నీవు దిగిరావలెనని రాజు
ఆజ్ఞాపించుచున్నాడనెను. 10 అందుకు ఏలీయా – నేను దైవజనుడనైతే అగ్ని ఆకాశమునుండి దిగివచ్చి నిన్ను నీ
యేబదిమందిని దహించునుగాక అని యేబదిమందికి అధిపతియైన వానితో చెప్పగా, అగ్ని ఆకాశమునుండి దిగి
వానిని వాని యేబదిమందిని దహించెను. 11 మరల రాజు ఏబదిమందిమీద అధిపతియైన మరియొకనిని వాని
యేబదిమందితో కూడ పంపగా వీడువచ్చి – దైవజనుడా, త్వరగా దిగి రమ్మని రాజు ఆజ్ఞాపించుచున్నడనెను. 12
అందుకు ఏలీయా – నేను దైవజనుడనైతే అగ్ని ఆకాశము నుండి దిగివచ్చి నిన్ను నీ యేబదిమందిని దహించునుగాక
అని చెప్పగా, ఆకాశమునుండి దేవుని అగ్ని దిగివానిని వాని యేబదిమందిని దహించెను. 13 ఇంకను రాజు ఏబది
మందికి అధిపతియైన యొకనిని వాని ఏబదిమందితో కూడ పంపగా ఏబదిమందిమీద అధిపతియైన ఆ మూడవవాడు
వచ్చి ఏలీయా యెదుట మోకాళ్లూని – దైవజనుడా, దయచేసి నా ప్రాణమును నీ దాసులైన యీ యేబదిమంది
ప్రాణములను నీ దృష్టికి ప్రియమైనవిగా ఉండనిమ్ము. 14 చిత్తగించుము; ఆకాశమునుండి అగ్ని దిగి వెనుకటి
పంచ దశాధిపతులను ఇద్దరిని వానివాని యేబదిమందితో కూడ దహించెను; అయితే నా ప్రాణము నీ దృష్టికి
ప్రియమైనదిగా ఉండనిమ్మని మనవి చేయగా 15 యెహోవా దూత – వానికి భయపడక

వానితోకూడ దిగిపొమ్మని ఏలీయాకు సెలవిచ్చెను గనుక అతడు లేచి వానితోకూడ రాజునొద్దకు వచ్చెను. 16
అతడు వచ్చి రాజును చూచి – విచారణచేయుటకు ఇశ్రాయేలువారిమధ్య దేవుడన్నవాడు లేడనుకొని నీవు
ఎక్రోను దేవతయగు బయల్జెబూబు నొద్ద విచారణ చేయుటకై దూతలను పంపితివే; నీవెక్కిన మంచము మీదనుండి
దిగి రాకుండ నిశ్చయముగా నీవు మరణమవుదువు అని చెప్పెను. 17 ఏలీయా ద్వారా యెహోవా సెలవిచ్చిన
మాట ప్రకారము అతడు చనిపోయెను. అతనికి కుమారుడు లేనందున యూదా రాజైన యెహోషాపాతు కుమారుడైన
యెహోరాము ఏలుబడిలో రెండవ సంవత్సరమందు యెహోరాము అతనికి మారుగా రాజాయెను. 18 అహజ్యా
చేసిన యితర కార్యములనుగూర్చి ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

# 2 Kings 1

*The revolt of Moab-Sickness of Ahaziah, king of Israel.*

1 Then Moab rebelled against Israel after the death of Ahab.

2 And Ahaziah fell down through a lattice in his upper chamber that was in Samaria, and was sick: and he sent messengers, and said unto them, Go, enquire of Baalzebub the god of Ekron whether I shall recover of this disease.

3 But the angel of the LORD said to Elijah the Tishbite, Arise, go up to meet the messengers of the king of Samaria, and say unto them, Is it not because there is not a God in Israel, that ye go to enquire of Baalzebub the god of Ekron?

4 Now therefore thus saith the LORD, Thou shalt not come down from that bed on which thou art gone up, but shalt surely die. And Elijah departed.

5 And when the messengers turned back unto him, he said unto them, Why are ye now turned back?

6 And they said unto him, There came a man up to meet us, and said unto us, Go, turn again unto the king that sent you, and say unto him, Thus saith the LORD, Is it not because there is not a God in Israel, that thou sendest to enquire of Baalzebub the god of Ekron? therefore thou shalt not come down from that bed on which thou art gone up, but shalt surely die.

7 And he said unto them, What manner of man was he which came up to meet you, and told you these words?

8 And they answered him, He was an hairy man, and girt with a girdle of leather about his loins. And he said, It is Elijah the Tishbite.

*Fire called from heaven by Elijah-Death of Ahaziah.*

9Then the king sent unto him a captain of fifty with his fifty. And he went up to him: and, behold, he sat on the top of an hill. And he spake unto him, Thou man of God, the king hath said, Come down.

10And Elijah answered and said to the captain of fifty, If I be a man of God, then let fire come down from heaven, and consume thee and thy fifty. And there came down fire from heaven, and consumed him and his fifty.

11Again also he sent unto him another captain of fifty with his fifty. And he answered and said unto him, O man of God, thus hath the king said, Come down quickly.

12And Elijah answered and said unto them, If I be a man of God, let fire come down from heaven, and consume thee and thy fifty. And the fire of God came down from heaven, and consumed him and his fifty.

13And he sent again a captain of the third fifty with his fifty. And the third captain of fifty went up, and came and fell on his knees before Elijah, and besought him, and said unto him, O man of God, I pray thee, let my life, and the life of these fifty thy servants, be precious in thy sight.

14Behold, there came fire down from heaven, and burnt up the two captains of the former fifties with their fifties: therefore let my life now be precious in thy sight.

15And the angel of the LORD said unto Elijah, Go down with him: be not afraid of him. And he arose, and went down with him unto the king.

16And he said unto him, Thus saith the LORD, Forasmuch as thou hast sent messengers to enquire of Baalzebub the god of Ekron, is it not because there is no God in Israel to enquire of his word? therefore thou shalt not come down off that bed on which thou art gone up, but shalt surely die.

17So he died according to the word of the LORD which Elijah had spoken. And Jehoram reigned in his stead in the second year of Jehoram the son of Jehoshaphat king of Judah; because he had no son.

18Now the rest of the acts of Ahaziah which he did, are they not written in the book of the chronicles of the kings of Israel?